# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య



◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

శనివారం 24 ఫిబ్రవరి,2024,పేజీలు 8


## స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి రుణాల మంజూరు

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 23 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి రుణాలు మంజూరు ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్



(స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, ఏ. పి. డి. అర్క చరణ్ దాస్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కోవ హనుమంతరావు లతో కలిసి స్వయం సహాయక సంఘాల ఆర్థిక స్థితిగతులు, పురోగతిపై జిల్లాలోని ఏ. పి. ఎం.లు, సి. సి. లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి రుణాల మంజూరు ద్వారా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి స్వయం సహాయక సంఘం అభివృద్ధిపై క్షేత్రస్థాయిలో సమీక్షలు చేపట్టి సంబంధిత సంఘాల మహిళలతో ముఖాముఖి సమావేశం నిర్వహించి ఆయా సంఘాలలో నెలకొన్న సమస్యలను గుర్తించాలని తెలిపారు. తరువాయి 4లో

## దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది కాదు, చచ్చేది కాదు

❖ కాంగ్రెస్ హయాంలో 12 లక్షల కోట్లు దోసుకున్నారు ❖ రాష్ట్రాన్ని దోసుకున్నారు కాబట్టే కెసిఆర్ కుటుంబాన్ని ప్రజలు తిరస్కరించారు ❖ పెద్దపల్లి పార్లమెంట్ లో బిజెపి జెండా ఎగరవేయాలి ❖ నరేంద్ర మోడీ నాయకత్వం దేశానికి రక్ష ❖ కేంద్ర మంత్రి, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 23, సూర్య మేజర్ న్యూస్:**



దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది కాదు చచ్చేది కాదని కేంధ్ర మంత్రి వర్యులు, బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం బెల్లంపల్లిలో జరిగిన బిజెపి విజయ సంకల్పయాత్రలో పాల్గొని మాట్లాడారు. దేశాన్ని 75 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలించి పూర్తిగా దోచుకు తిన్నారని మండిపడ్డారు. తరువాయి 3 లో...

## పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### -కలెక్టర్ రాహుల్ రాజ్

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 23 సూర్య మేజర్ న్యూస్**





ప్రధానమంత్రి విశ్వ కర్మ యోజన పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశం మందిరంలో నిర్వహించిన పిఎం విశ్వ కర్మ యోజన పథకం పై పంచాయితీ కార్యదర్శులు, ఎంపీఓ లకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పిఎం విశ్వ కర్మ యోజన పథకం పై విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ పథకం ముఖ్యంగా కులవృత్తి చేసుకునే వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పథకం కింద కేవలం 5 శాతం తక్కువ వడ్డీకి రుణం పొందవచ్చుని, సబ్సిడీ సైతం ఉంటుందని, వివిధ వృత్తులు చేసుకునే వారికి శిక్షణ ఇవ్వడం ,మార్కెటింగ్ తో పాటు, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. పిఎం విశ్వ కర్మ యోజన పథకం క్రింద వడ్రంగులు, కమ్మరులు, గంపలు, చాపలు, చీపురులు వంటి వివిధ పరికరాల తయారీదారులు, బంగారం పని చేసే వారు, కుమ్మరులు, శిల్పులు, చర్మకారులు, పాదరక్షల తయారీ దారులు, తాపీ పనివారు, క్షురకులు (నాయీ వృత్తిదారులు), రజకులు, దర్జీలు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్, రేషన్ కార్డు, సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో సిఎస్‌సి సెంటర్స్, గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని ఎంపిక చేసి శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడతలో లక్ష రూపాయలు ఋణం మంజూరు చేయడం జరుగుతుందని, నిర్ణిత సమయంలో చెల్లించిన వారికీ తిరిగి 2 లక్షల ఋణం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. పంచాయితీ కార్యదర్శులు, ఎంపీఓ లు గ్రామాల్లో విస్తృత అవగహన కల్పించాలని అన్నారు. నిరుద్యోగ యువతకు ఈ పథకాన్ని సద్వినియోగపరచుకోవాలని సూచించారు. ఈ అవగాహన సదస్సులో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పద్మభూషణ్ రాజు, జిల్లా పంచాయితీ అధికారిణి శ్రీలత, ఎల్ డి ఎం భాస్కర్, ఎం ఎస్ ఎం ఇ డైరెక్టర్ రాజేష్ కుమార్, మెప్మా డి ఎం సి శ్రీనివాస్, సి ఎస్ సి మేనేజర్ రాహల్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడే అక్కకొండ నృసింహుడి జాతర

**- తెల్లవారు జామున రథోత్సవం - తరలి రానున్న భక్తులు**
**- అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ సభ్యులు - కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం**





**కడెం ,ఫిబ్రవరి23,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కడెం మండలంలోని పురాతన శ్రీ అక్క కొండ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా శనివారం రోజున జాతర మరియు రథోత్సవ కార్యక్రమం కొరకు ఆలయ కమిటీ వారు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. గోదావరి నదికి చేరువలో దట్టమైన అడవిలో గుట్టలపై వెలసిన శ్రీ అక్కకొండ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం మరియు ఇతర పూజలు వైభవంగా జరిగాయి. భక్తులు ఈ ఆలయ దర్శనానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచే కాకుండా నిజామాబాద్ ,వరంగల్ ,కరీంనగర్ ,మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామి వారిని దర్శించుకుంటారు.

### కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం

పరమ పావని గౌతమి గోదావరి నది తీరాన నిర్మల్ జిల్లా కడెం మండలంలోని దిల్దార్ నగర్ , ఎలగడపా, సారంగాపూర్ గ్రామాల సమీపంలో దట్టమైన అడవి ప్రాంతంలో వెలసిన శ్రీ అక్క కొండ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం రాత్రిపూట జాతర జరిగి, తెల్లవారుజామున రథోత్సవం అనంతరం కొందరు భక్తులు వంట చేసుకుని వెళ్లడం ఒక ప్రత్యేకత. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా అక్క కొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామిని పిలుస్తారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు రెండు, మూడు రోజులు ఇక్కడే ఉండి, పూజలు ముగించుకొని వెళ్లడం ఇక్కడి విశిష్టత. వారం రోజులపాటు ఆలయం వద్ద విశిష్టమైన పూజలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా స్వామివారి ప్రాంగణంలో సుదర్శన యాగం, స్వామివారి కళ్యాణం జాతర అత్యంత అద్భుతంగా నిర్వహిస్తారు.

### జాతర కొరకు ఏర్పాట్లు పూర్తిచేసాం - బుర్ర రాజా రమేష్ గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు



శ్రీ అక్క కొండ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశామని ఆలయ కమిటీ అధ్యక్షులు బుర్ర రాజ రమేష్ గౌడ్ తెలిపారు. ఈ ఉత్సవాలకు వివిధ జిల్లాలతో పాటు మహారాష్ట్ర నుంచి సైతం భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తారు. పోలీసుల సహకారంతో ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా, అదేవిధంగా జాతర సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఎదురుకాకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశామన్నారు. జాతరలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దీవెనలు పొందాలి.

# మున్సిపల్ సర్వసభ్య సమావేశం





**మంచిర్యాల టౌన్,ఫిబ్రవరి 23,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మంచిర్యాల పురపాలక సంఘంలో నూతనంగా నియమితులైన మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్య,వైస్ చైర్మన్ చల్లా మహేష్ ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం శుక్రవారం స్థానిక పూరపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణంలోని స్ట్రీట్ లైట్స్ కరెంటు పోల్స్ తరలించుటకు విద్యుత్ శాఖ, మంచిర్యాలకు13.88 లక్షలు చెల్లించుటకు ఆమోదించారు. పట్టణంలో అత్యవసరముగా వివిధ పనులు చేపట్టడానికి మంజురైన 50.81 లక్షల నిధుల ధ్రువీకరించారు. మున్సిపాలిటీలో పని చేస్తున్న పారిశుద్ధ కార్మికులు వెయ్యి రూపాయల జీతం పెంపుతో ఫిబ్రవరి నెల జీతం 4.53 లక్షల జీతం ఇవ్వడానికి ఆమోదించారు. గోదావరి నది ఒడ్డున ఉన్న మాతా శిశు ఆసుపత్రిని స్థానిక ఐబీ కి మార్చాలని ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని ఆమోదించారు. స్థానిక జడ్పీ హైస్కూల్ రోడ్డు పైన ఉన్న సుమారు 15 రేఖల షెడ్లు తొలగింపు ఆమోదం తెలిపిన తెలిపారు. ఇవే కాకుండా 40 అజెండా అంశాలను కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్,మేనేజర్ విజయ్ కుమార్,కౌన్సిల్ సభ్యులు,మున్సిపల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## గజ్జలమ్మ దేవి ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామారావు పటేల్



**కుంటాల,ఫిబ్రవరి 22,సూర్య మేజర్ న్యూస్**

కుంటాల మండలంలో జరిగిన గజ్జలమ్మ ఆలయం వార్షికోత్సవంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గజ్జలమ్మ అమ్మవారి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ముజ్గే మందారల- అక్షరమాల గజ్జలమ్మ తల్లి ఆడియో ఆవిష్కరణ చేయడం జరిగింది .ఆయనను ఆలయ కమిటీ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇందులో బిజెపి నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు,భక్తులు ఉన్నారు.

## సమ్మక్క సారలమ్మకు ఎమ్మెల్యే నిలువెత్తు బంగారం సమర్పణ



**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి23,సూర్య మేజర్ న్యూస్:**

సమ్మక్క,సారలమ్మ జాతర సందర్భంగా మంచిర్యాల శాసనసభ సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కు నిలువెత్తు బెల్లం ను అమ్మవార్లకు మహిళా కాంగ్రెస్ శ్రేణులు మొక్కుబడిగా సమర్పించారు. మంచిర్యాల గోదావరి తీరాన జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరలో మహిళా కాంగ్రెస్ నేతలు ప్రేమ్ సాగర్ రావు బరువు 75 కిలోల బంగారం ( బెల్లం)ను తూకం వేసి అమ్మవార్లకు సమర్పించారు. ప్రేమ్ సాగర్ రావు ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో పాటు ఆయన ఆరోగ్యాంగ ఉండాలని నియోజకవర్గం ప్రజలకు నిత్యం సేవలు అందిస్తూ అభివృద్ధి దశలో ముందుకు వెళ్లాలని మహిళా నేతలు అమ్మవార్లను మొక్కుకున్నారు. ప్రేమ్ సాగర్ రావు, సురేఖ ల పేరిట అమ్మవార్లు కొలువుతీరిన గద్దెల వద్ద పూజలు చేశారు. ఈకార్యక్రమం మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు హేమలత ఆధ్వర్యంలో జరగగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తూముల నరేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి,జిల్లా అధికారప్రతినిది సిరిపురం రాజేశం,మాజీ ఛైర్పర్సన్ వసుందర, సింగల్ విండో డైరెక్టర్ తూమల వెంకటేష్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పెంట రజిత,బీసీ అధ్యక్షులు ఒడ్డె రాజమౌళి,జిల్లా నాయకులు,అర్కాల హేమలత,సింగతి మురళి,జితేందర్ రావు,బొడ్డు శంకర్,వంగపల్లి రవీందర్,మాజీ కౌన్సిలర్ మీనం లక్ష్మి ఆగయ్య, అంకం మనోజ్, నాయకులు,నాగేశ్వర్ , సుధమల్ల అశోక్ తేజ,పట్టణ యువజన అధ్యక్షులు షేర్ పవన్,గట్టు స్వామి,ఆవుల సాయి,రమేష్ నాయక్,బద్రి ప్రకాష్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది కాదు, చచ్చేది కాదు

**❖ కాంగ్రెస్ హయాంలో 12 లక్షల కోట్లు దోసుకున్నారు ❖ రాష్ట్రాన్ని దోసుకున్నారు కాబట్టే కెసిఆర్ కుటుంబాన్ని ప్రజలు తిరస్కరించారు ❖ పెద్దపల్లి పార్లమెంట్‌లో బిజెపి జెండా ఎగరవేయాలి ❖ నరేంద్ర మోడీ నాయకత్వం దేశానికి రక్ష ❖ కేంద్ర మంత్రి, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి**





( మొదటి పేజీ తరువాయి )

కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో అన్ని రంగాల ను సమస్యల్లో పడేసిందని దేశంలో కాంగ్రెస్ 40 సీట్లు కూడా గెలవదని రాహుల్ గాంధీ అసమర్థుడని పేర్కొన్నారు. 10 సంవత్సరాలు సోనియా గాంధీ నేతృత్వంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ 12 లక్షల కోట్లను దోచుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలో గతంలో కేసీఆర్ తన కుటుంబం రాష్ట్రాన్ని దోచుకు తిన్నారని, ప్రజలు వారికి సరైన గుణపాఠం చెప్పి తెలంగాణలో వారిని తిరస్కరించారని మండిపడ్డారు. దేశంలో అనేక తొమ్మిది సంవత్సరాలుగా నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని, ప్రపంచ దేశాలకు దీటుగా భారతదేశాన్ని నిలబెట్టిన ఘనత నరేంద్ర మోడీకే దక్కిందని తెలిపారు. దేశంలో 500 ఏళ్ల కల అయిన రామ మందిర నిర్మాణాన్ని ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి నరేంద్ర మోడీ అని పేర్కొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మళ్ళీ ప్రజలంతా నరేంద్ర మోడీ వైపే ఉన్నారని దేశంలో 360 సీట్లు గెలవడం ఖాయమని అన్నారు. దేశానికి నరేంద్ర మోడీ నాయకత్వం రక్షగా నిలుస్తుందని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంటులో బిజెపి జెండా ఎగరవేయాలని అన్నారు. ఆయన వెంట పెద్దపల్లి పార్లమెంట్ ఇన్చార్జ్, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, ఎస్సీ మోర్చా జాతీయ ఉపాధ్యక్షుడు ఎస్ కుమార్, మంచిర్యాల జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘునాథ్, విజయ సంకల్పయాత్ర ఇన్చార్జి పల్లె గంగారెడ్డి, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే అమరాజుల శ్రీదేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఎమాజీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలి

**- కలెక్టర్ రాహుల్ రాజ్**

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 23 సూర్య మేజర్ న్యూస్**



ప్రభుత్వ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లాలోని భీమ్ పూర్ మండలం గొల్లఘాట్ గ్రామాన్ని అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు భగీరథ నీరు సరఫరా లేకోవడంతో అవస్థలు పడుతున్నామని కలెక్టర్ కు విన్నవించగా మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి నీటి సరఫరా అంతరాయంకు గల కారణాలు తెలుసుకొని, త్వరగా నీటి సరఫరా పునరుద్ధరించాలని ఆదేశించారు. రోడ్డు మార్గం సరిగా లేదని, అలాగే ఉపాధిహామీ బిల్లులు రావడం లేదని విన్నవించాగా, గ్రామానికి రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వానికి నివేదిక పంపుతామని, ఉపాధి హామీ పెండింగ్ బిల్లుల విడుదలకు చర్యలు తీసుకుంటామన్నారు. ఉచిత విద్యుత్, గ్యాస్ సిలిండర్ల సైతం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పీఎం జన్మన్ పథకం క్రింద అర్హులైన వారికీ ఇళ్ల నిర్మాణాలు, ఆధార్, ఇతర అవసరమైన ధ్రువీకరణ పత్రాల మంజూరుకు గ్రామంలో క్యాంప్ నిర్వహించాలని తహశీల్దార్, ఎంపీడీఓ లను ఆదేశించారు. అనంతరం గ్రామంలో కలెక్టర్ పర్యటించి సమస్యలను స్వయంగా పరిశీలించారు. పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి చదువులో విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ సత్యనారాయణ రావు, ఎంపీడీవో గోపాల్ క్రిష్ణ రెడ్డి, మిషన్ భగీరథ, సంబంధిత అధికారులు, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.



## సభ్యురాలు ఏడాదికి లక్ష రూపాయలు ఆదాయం వచ్చేలా చూడాలి



**తలమడుగు,ఫిబ్రవరి23,సూర్య మేజర్ న్యూస్**

తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామంలో గల రైతువేదికలో శుక్రవారం తలమడుగు,తాంసీ మరియు భీంపూర్ మండల గ్రామా సంఘం సహాయకులకు మరియు రేపు రెండు రోజుల( 23.2.24 & 24.2.24) సంఘ సభ్యులకు లఖ్పతి దీదీ సంఘ సభ్యురాలు లక్షాధికార్లు తయారీ చేయుటకు శిక్షణ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా డిపిఎం బిట్ల గంగన్న మాట్లాడుతూ సంఘ సభ్యులకు ఇతర సంస్థల నుండి మరియు బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించి సభ్యురాలు సంవత్సరం నకు కనీసం లక్ష రూపాయలు ఆదాయం వచ్చేవిధముగా చూడాలని గ్రామా సంఘం సహాయకులకు తెలుపడం జరిగినది. ఈ కార్యక్రమములో ఏపిఎం హెచ్ఆర్ డిఆర్డిఏ తమ్మల శ్రీనివాస్, తలమడుగు ఏపిఎం రాపెల్లి స్వామి , భింపూర్ ఏపిఎం ప్రసాద్, తాంసి ఏపిఎం రవీందర్ సీసీ లు మరియు గ్రామా సంఘం సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే లాస్య నందిత కుటుంబాన్ని పరామర్శించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే

**- లాస్యనందిత అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది - బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి**



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 23, సూర్య మేజర్ న్యూస్:**

హైదరాబాద్ ఓఆర్ఆర్ పై శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బి ఆ ర్ ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి చెందారు. బంగారు భవిష్యత్ ఉన్న ఆ కుటుంబంలోని బిడ్డ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం మానసికంగా తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## పి ఆర్ టి యు తెలంగాణ జిల్లా శాఖ క్యాలెండర్ ఆవిష్కరించిన డిఈఓ

**ఆదిలాబాద్,ఫిబ్రవరి23,సూర్య మేజర్ న్యూస్**


పిఆర్టియు తెలంగాణ జిల్లా శాఖ క్యాలెండర్ ఆవిష్కరణ పిఆర్టియు తెలంగాణ టీచర్స్ యూనియన్ యొక్క క్యాలెండర్ ను శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రణీత ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగినది.ఈ సందర్భంగా డి.ఈ.ఓ. మాట్లాడుతు విద్యా అభివృద్ధికి పాటుపడాలని,నూతనంగా ఏర్పాటు అయినా కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఆడే నూర్ సింగ్, నర్రా నవీన్ యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ జాదవ్ ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షుడు సునీల్ కుమార్ ,రూపావత్ దినేష్ ,సెక్టోరియల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో కాంగ్రెస్ పార్టీ పనైపోయింది

**- పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాహుల్ విదేశాలకు వెళ్లక తప్పదు - తెలంగాణ రాష్ట్రాన్ని దోసుకున్న కేసీఆర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రజలు తిరస్కరించారు**

**- కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బి.కిషన్ రెడ్డి**







**బెల్లంపల్లి, ఫిబ్రవరి 23, సూర్య మేజర్ న్యూస్ :**

దేశంలో కాంగ్రెస్ పార్టీ పని కతమైపోయిందని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఆ పార్టీ దేశంలో తుడిచి పెట్టుకుపోతుందని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బి.కిషన్ రెడ్డి అన్నారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన బీ జే పీ విజయ్ సంకల్పయాత్ర బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లక తప్పదని కేంద్ర మంత్రి బి కిషన్ రెడ్డి జ్యోస్యం చెప్పారు. దేశాన్ని 75 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ పార్టీ 12 లక్షల కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడిందని కేంద్ర మంత్రి ఆరోపించారు. పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన ముఖ్యమంత్రి కేసీఆర్ అతని కుటుంబం లక్షలాది కోట్ల రూపాయలు దోసుకున్నారని దీంతో కెసిఆర్ కుటుంబాన్ని తెలంగాణ ప్రజలు గత ఎన్నికల్లో తిరస్కరించారని పేర్కొన్నారు. కెసిఆర్ కుటుంబం లిక్కర్, ఇసుక, ల్యాండ్ మాఫియాలను పెంచి పోషించారని విమర్శించారు. తెలంగాణలో మనం పెనం నుంచి పొయ్యి లో పడ్డామని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ 40 సీట్లకు పరిమితం అవుతుందని బిజెపి 375 పార్లమెంటు స్థానాలు గెలుస్తుందని అన్నారు. దేశంలో పాలిస్తున్న మోడీ ప్రభుత్వం ఒక పైసా అవినీతి జరగకుండా దేశాన్ని పాలించిందని పేర్కొన్నారు. పేదలకు ఐదు కిలోల బియ్యం అందిస్తుందని ప్రపంచంలో దేశాన్ని అభివృద్ధిలో ఐదవ స్థానంలో నిలబెట్టిన ఘనత ప్రధాని మోడీదే అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంటు స్థానాన్ని గెలుచుకునేందుకు ప్రజలు బిజెపికి ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభకు బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు వెరవెల్లి రఘునాథ్ అధ్యక్షత వహించారు. ఈ సభలో మాజీ ఎమ్మెల్యేలు అమురాజుల శ్రీదేవి, బడిగె శోభక్క, బిజెపి పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జి ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, జిల్లా ఇన్చార్జి పల్లె గంగారెడ్డి, బిజెపి ఎస్సీ మోర్చ జాతీయ ఉపాధ్యక్షుడు ఎస్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యల ఏమాజి, బిజెపి జిల్లా, రాష్ట్ర నాయకులు పులుగం తిరుపతి ,కోయిల్కార్ గోవర్ధన్, రాచర్ల సంతోష్ ,రాజు లాల్ యాదవ్, డాక్టర్ సజ్జనపు బ్రహ్మానందం, చిలుముల శ్రీకృష్ణదేవరాయులు, చిరంజీవి, పెద్ద సంఖ్యలో బిజెపి కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## పురుగుల మందు త్రాగి వ్యక్తి మృతి

**సోన్, ఫిబ్రవరి 23 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని న్యూ వెల్మల్ గ్రామానికి చెందిన వ్యక్తి శుక్రవారం పురుగుల మందు త్రాగి మరణించినట్లు ఎస్సై రవీందర్ తెలిపారు. ఎస్సై రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం న్యూ వెల్మల్ గ్రామానికి చెందిన మృతుడు అలకొండ సంతోష్ (47) అనే వ్యక్తి గత కొన్ని రోజుల నుండి మద్యానికి బానిసై ఏలాంటి పని చేయకుండా ఉంటున్నాడని, గత నాలుగు నెలల క్రితం తన కూతురి వివాహం చేశాడని, మృతుని భార్య ఏం పని చేయకుండా ఉంటే ఎలా అని,అనడం వలన మృతుడు మనస్థాపం చెంది మద్యం తాగుతూ, మద్యానికి బానిసై భార్య మందలించినదని గుర్తుతెలియని పురుగుల మందు తన ఇంట్లోనే త్రాగాడని, భార్య, బంధువులు మృతుడిని ఆసుపత్రికి తరలించగా డాక్టర్ మృతుడిని పరీక్షించి తను చనిపోయినట్టుగా నిర్ధారించి కుటుంబ సభ్యులకు తెలియజేశారని, మృతుడి భార్య పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవీందర్ తెలిపారు.

## స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి రుణాల మంజూరు

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**

( మొదటి పేజీ తరువాయి )

ప్రతి సంఘం ఖాతాతో బ్యాంకు లింకేజీ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయాలని, ఆయా సంఘాలు



గతంలో పొందిన రుణాలను తిరిగి చెల్లించే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు అర్హత కలిగిన సంఘాలను గుర్తించి రుణ మంజూరు ద్వారా వారిని ప్రోత్సహించాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా ఎదిగేందుకు బ్యాంకు అధికారులు, ఏ. పి. ఎం. లు, సి. సి. లు సమన్వయంతో పని చేయాలని, స్త్రీ నిధి రుణాల రికవరీ ప్రక్రియ ఈ ఆర్థిక సంవత్సరం ముగింపులోగా పూర్తి చేయాలని, స్వయం సహాయక సంఘాల సభ్యులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించాలని, రుణాల రికవరీ, బ్యాంకు లింకేజీలలో వెనుకబడి ఉన్న మండలాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి పి ఎం లు రామకృష్ణ, అన్నాజీ, యశోద, యాదగిరి, జిల్లాలోని అన్ని మండలాల ఏ పి ఎం లు, సి సి లు పాల్గొన్నారు.

## 1వ తరగతిలో ప్రవేశం కొరకు దరఖాస్తులు స్వీకరణ

**- జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్ రెడ్డి**

**మంచిర్యాల,ఫిబ్రవరి 23,సూర్య మేజర్ న్యూస్ :**

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 1వ తరగతిలో ప్రవేశం కొరకు షెడ్యూల్డ్ కులముల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నందు జిల్లాకు 2 సీట్లు కేటాయించడం జరిగిందని, అభ్యర్థులు జిల్లా వాసులై ఉండి జూన్ 1, 2017 నుండి మే 31, 2018 మధ్య జన్మించి ఉండాలని, సంబంధిత శాఖ ద్వారా జారీ చేయబడిన జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా ఉండాలని, అభ్యర్థి పేరిట జారీ చేయబడిన కుల ధ్రువీకరణ పత్రం కలిగి ఉండాలని, గ్రామీణ ప్రాంతాల వారు 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారు 2 లక్షల రూపాయలకు మించకుండా వార్షిక ఆదాయం కలిగి ఉండాలని తెలిపారు. అభ్యర్థులు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు తదితర ధ్రువపత్రాలతో మార్చి 12వ తేదీ సాయంత్రం 3 గంటలలోగా తమ దరఖాస్తులను సమర్పించాలని, మార్చి 15వ తేదీన లాటరీ పద్ధతిన అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు 9441874738 లో, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సంప్రదించవచ్చని, అర్హత, ఆసక్తి కల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 23 సూర్య మేజర్ న్యూస్**

రైతులు పండించిన పంటలకు,గిట్టుబాటు ధర కల్పిస్తూ, గిట్టుబాటు ధరలకు చట్ట బద్దత కల్పించాలని,రైతుస్వరాజ్యవేదిక. జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వామి నాథన్ కమీషన్ సూచనలు అమలు చేయాలని అన్నారు, లకింపూర్, ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రైతుల పై, పైశాచిక దాడులు చేస్తూ పంజాబ్, హర్యానా పోలీసులు కాల్పులు జరిపి, 24,ఏండ్ల, యువ రైతును, పొట్టన పెట్టుకున్న, బిజెపి ప్రభుత్వం, ఫాసిస్ట్ విధానాన్ని రైతుస్వరాజ్యవేదిక, తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పి, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని,చెప్పి అధికారంలోకి వచ్చిన కేంద్ర బిజెపి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి పది సంవత్సరములు దాటినా ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆరోపించారు. హర్యానా,పంజాబ్, రాష్ట్రాల రైతులు, గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ఢిల్లీలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారని సూచించారు. అలాంటి పరిస్థితుల్లో, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా,చర్యలు తీసుకునేది పోయి, రైతులపై విచక్షణా రహితంగా దాడులు చేసి, రైతుల ఉద్యమాన్ని, అణచి వేసేందుకు కుట్ర పన్ని, రోడ్డు పై మేకులు దిగ్గొట్టి, హర్యానా పంజాబ్ బార్డర్‌లో, రైతులపై బాష్ప వాయువులను ప్రయోగించి శత్రువులను తరిమి కొట్టినట్టు, తరిమి కొట్టడం,అమానుషంగా భావిస్తుందని సూచించారు. అదేవిధంగా,మొన్న,నిన్న,హర్యానా పంజాబ్, బార్డర్‌లో,హర్యానా పోలీసులు కాల్పులు జరిపి, 24,సంవత్సరాల, యువ రైతు, శుభ కరణ్, ను, పొట్టన పెట్టుకున్న ఘనత బిజెపి మతతత్వ, ఫాసిస్ట్ దాడులకు నిదర్శనమని అన్నారు. రైతులు ఆరు నెలలకు సరిపోయే తిండి సామాగ్రిని తెచ్చుకున్న రైతులను నకిలీ రైతులుగా, గుండాలుగా, పరిగణించడం బిజెపి ప్రభుత్వ,మతోన్మాద పాలనకు అద్దం పడుతుందని తెలిపారు. అంటే, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తే, ధనిక రైతులు అవుతారని, ఎల్లప్పుడు, రైతులు పేదవారు గానే బతకాలని, ఆరెస్సెస్,భావిస్తుందనారు, కాబట్టి దాని అడుగు జాడలో పయనిస్తున్న, బిజెపి ప్రభుత్వం, ఆరెస్సెస్ అండతో రైతుల పై, విచక్షణా రహితంగా దాడులు చేసి ఆరెస్సెస్, మెప్పు పొందడానికి, మాత్రమే పని చేస్తుంది. తప్ప, ఈ ప్రభుత్వం, ప్రజల ప్రభుత్వం కాదని తేలి పోయింది. ఇప్పటికైనా, రైతులు చేస్తున్న ఉద్యమం న్యాయమైనదని భావిస్తూ, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు, కల్పించేందుకు, స్వామి నాథన్ కమీషన్ సూచనలు అమలు చేయాలని, వాటికి చట్ట బద్దత కల్పించాలని, పోలీసులు జరిపిన కాల్పుల్లో మరణించిన రైతు కుటుంబానికి,నష్ట పరిహారంచెల్లించి,వారి కుటుంబాన్ని ఆదుకోవాలని, డిమాండ్ చేశారు.

సూర్య
శనివారం 24 ఫిబ్రవరి , 2024

## అభివృద్ధి పనులు ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి



**బోథ్ టౌన్,ఫిబ్రవరి 23,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలంలో అభివృద్ధి పనులు ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి కౌఠ బి పొచ్చేర నారాయపూర్ లో 5లక్షలరుపయలతోసీసీ రోడ్డు పనులు ప్రారంభం కావడంతో ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి దనసరి సీతక్కకి ఆడే గజేందర్కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం కౌఠ బి గ్రామంలో న్రేగ్స్ ఎన్.ఆర్.జి.ఎస్.నిధుల నుండి 5 లక్షలు మంజూరు కావడం తొ భూమి పూజ చేసి సి.సి రోడ్డు పనులు ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ ఆడే వసంతరావు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రఫుల్ చందర్ రెడ్డి బోథ్,ఎంపిటిసి మహేందర్ కుర్మే , మండల ప్రధాన కార్యదర్శి ఇట్టేడి రాజురెడ్డి మార్కెట్ డైరెక్టర్ పోశెట్టి అబ్బు నేరడిగొండ ఏలేటి రాజశేఖర్ రెడ్డి బూపెల్లి శ్రీధర్ వంశీ రెడ్డి సాయికిరణ్ రెడ్డి గుడాల శేఖర్ సీనియర్ నాయకులు నాగభూషణ్ రెడ్డి బుచ్చారె బోడ్డి రవీందర్ రెడ్డి మాజీ సర్పంచ్ రాధిక గంగాధర్ నారాయణాపుర్ ఉమేష్, మాజీ ఎంపీటీసీ ముకుంద్ మాజీ ఉపసర్పంచ్ రవీందర్ లు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలను పరిశీలించిన సమగ్ర శిక్ష సోషల్ ఆడిట్ బృందం

**సిరికొండ ఫిబ్రవరి 23 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో శుక్రవారం సమగ్ర శిక్ష సామాజిక పరిశీలన చేపట్టారు. హైదరాబాద్ కు చెందిన సామాజిక, ఆర్థిక అధ్యయన కేంద్ర బృందం (సెస్ )పరిశీలించి



సమగ్ర శిక్ష ద్వారా అమలు అవుతున్న కార్యక్రమాలపై అధ్యయనం చేశారు. పాఠశాల స్థితిగతుల వివరాలను సేకరించారు. రికార్డులను పరిశీలించారు . విద్యార్థుల అభ్యాసన సామర్థ్యలు, మౌలిక వసతులు, ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాలు, సమగ్ర



శిక్ష అభియాన్ అమలు అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులకు కావాల్సిన ఆయా సౌకర్యాలు, వసతులు తదితర వివరాలను సేకరించారు. జిల్లాలో ఎంపికైన పాఠశాలలను తనిఖీ చేసి సంబంధిత వివరాలను డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కు నివేదికను పంపనున్నట్లు తెలిపారు. పాఠశాల ఎస్ సంధ్యారాణి పాఠశాలలో ఇంకా కావలిసిన మౌలిక వసతుల గురించి వివరించారు. సెస్ ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ కె చంద్రశేఖర్, రీసెర్చ్ సూపర్ వైజర్ రేణుక, ఎస్ఓ సంధ్యారాణి, ఉపాధ్యాయుల బృందం ఉన్నారు.

## ఎంపీడీవో ని సన్మానించిన హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు

**నేరడిగొండ,ఫిబ్రవరి 23,సూర్య మేజర్ న్యూస్**

నేరడిగొండ మండల ఎంపీడీవోగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎంపీడీవో రాజ్ వీర్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించిన హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు యన్ టి



రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అమృత్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ హక్కులపై మండలం లోని అనేక చోట్ల అవగాహన కల్పిస్తున్నామని,ఈ విషయం లో మీయొక్క సహాయ సహకారం ఉండాలని వారు మాట్లాడారు.

# షార్ట్ సర్క్యూట్‌తో గడ్డి వాము దగ్ధం

**కడెం,ఫిబ్రవరి 23,సూర్య మేజర్ న్యూస్**

ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్తో అగ్ని ప్రమాదం సంభవించి గడ్డివాము దగ్ధమైన ఘటన శుక్రవారం కడెం మండలంలోని నవాబ్ పేట్ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నవాబ్ పేట్ గ్రామానికి



చెందిన రాపల్లి సతీష్ అనే వ్యక్తి , గడ్డి వాము షార్ట్ సర్క్యూట్తో గడ్డివాముకు నిప్పు అంటుకొని 90 గడ్డి కట్టలు, సెంట్రింగ్ కర్రలు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు 50 వేల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపాడు. ఈ ప్రమాదంలో ప్రక్కనే ఉన్న గుమ్ముల భూమన్న అనే వ్యక్తి ఇంటికి నిప్పు అంటుకొని పాక్షికంగ కాలడం జరిగింది. స్థానికులు వెంటనే ఫైర్ ఇంజన్‌కు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి ఫైర్ ఇంజన్ చేరుకొని మంటలను ఆర్పి వేసింది. ఈ ప్రమాదంలో నష్టపోయిన తమని అధికారులు ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతన్నారు.

## జైళ్ల శాఖ డిజికి ఘన స్వాగతం పలికిన పోలీసు అధికారులు

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 23 సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లాకు విచ్చేసిన జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా కు డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, వర్టికల్ డిఎస్పి పోతారం శ్రీనివాస్, జిల్లా జైలు సూపరిండెంట్ అశోక్ కుమార్, పట్టణ సీఐలు కే సత్యనారాయణ, సాదరంగా ఆహ్వానించి, మర్యాదపూర్వకంగా పూల మొక్క అందజేసి ఘన



స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జైలు శాఖ ఐజి మురళి బాబు, వరంగల్ రేంజ్ డిఐజి సంపత్ కుమార్ ఉన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు
## జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థుల ఎంపిక

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 23, సూర్య మేజర్ న్యూస్:**



నస్పూర్ సాధన ఎక్సెన్సియా పాఠశాల మైదానంలో ఈనెల ఫిబ్రవరి 22న నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులు, అత్యంత ప్రతిభ కనబరిచి హైదరాబాద్ స్పోర్ట్స్ స్కూల్లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు సాధన పాఠశాలకు చెందిన కే రాము ఎనిమిదవ తరగతి సిహెచ్ రుచిత 8 తరగతి 400 మీటర్ల పోటీలలో ఎంపికైనట్లు పాఠశాల



ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, పాఠశాల పీఈటి ఈగ మారయ్య, ఒక ప్రకటనలో తెలియజేశారు. వీరిని నస్పూర్ మున్సిపాలిటీ చైర్పర్సన్ వేణు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు అని వీరు పేర్కొన్నారు. హైదరాబాదులో ఈనెల 25న జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు.

# లాస్య నందిత అకాల మరణం
# తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది

## - బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి

**బెల్లంపల్లి టౌన్, ఫిబ్రవరి 23 సూర్య మేజర్ న్యూస్,**

బంగారు భవిష్యత్ ఉన్న ఆ కుటుంబంలోని బిడ్డ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం మానసికంగా తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. అని బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి. కలెక్టర్ రాహుల్ రాజ్

**అదిలాబాద్ ఫిబ్రవరి 23 సూర్య మేజర్ న్యూస్**




ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలనిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చీఫ్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులకు సూచించారు. ఈ నెల 28 నుండి మార్చి 19 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగనున్న ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ పరీక్షల నిర్వహణపై శుక్రవారం ఇంటర్మీడియెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధులు కేటాయించిన అధికారులు వెంటనే ఆయా పరీక్షా కంద్రాలను సందర్శించి ఫర్నీచర్, విద్యుత్,మంచినీరు, వెలుతురు వంటి మౌలిక సదుపాయాలును పరిశీలించి ఏమైనా లోటుపాట్లు ఉంటె తెలిపితే తగు చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టీసీ బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవడంతో పాటు పరీక్షా కేంద్రాలవద్ద ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేయాలని అన్నారు..జిల్లాలో ప్రథమ,ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 21,527 మంది పరీక్షలు వ్రాయనున్నారని, ఇందుకోసం 30 కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. సి.సి.కెమెరా నిఘాలో పరీక్షలు కొనసాగుతాయని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్, దుర్వినియోగాలకు అవకాశం ఇవ్వకుండా పరీక్షలు సజావుగా నిర్వహించాలన్నారు. అధికారులకు ఇచ్చిన బుక్ లెట్ లోని మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ విద్యార్థులకు ప్రశ్నపత్రాలు, జవాబు పత్రాలు అందించి వాటిపై విద్యార్థులు హాల్ టికెట్ సరిగ్గా వేసేలా ఇన్విజిలేటర్ సంతకం చేసేలా చూడాలన్నారు. విద్యార్థులు గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చూడాలని, , ఉదయం తొమ్మిది గంటల తరువాత పరీక్షా కేంద్రానికి అనుమతించవద్దని స్పష్టం చేశారు.స్మార్ట్ ఫోన్లు, మొబైల్స్, స్మార్ట్ వాచీలు తదితర ఎలక్ట్రానిక్ గాడ్జెస్ పరీక్షా కేంద్రాలలో అనుమతించబడవని అన్నారు.. సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తాయన్నారు. పరీక్షా కేంద్రాలకు సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలనీ , పరీక్ష ప్రశ్నపత్రాలు ఓపెనింగ్ , జవాబు పత్రాలు ప్యాకింగ్, మొబైల్ ఫోన్ యాప్ అన్ని సీసీ కెమెరా ఆధ్వర్యం లో నిర్వహించాలని, సెల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతి లేదని, ప్రతి కేంద్రం లో ఎన్ ఎం లు మెడికల్ కిట్స్ తో అందుబాటులో వుండాలని, సరిపడా ఇన్విజిలేటర్ లను నియమించుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ నోడల్ అధికారి పరీక్షల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంత్ గాడ్గే బాబాకు భారతరత్న అవార్డు ఇవ్వాలి

**భైంసా,ఫిబ్రవరి 23,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని విశ్రాంతి భవనం వద్ద గల ఐలమ్మ జెండా వద్ద సంత్ గాడ్గే బాబా148వ జయంతి కార్యక్రమాన్ని సంత్ గాడ్గే బాబా అవార్డ్ గ్రహీత సుంకెట పోశెట్టి అధ్యక్షతన,బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా సంత్ గాడ్గే బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆర్.పి.ఐ నాయకులు దేవిదాస్ హస్తే,దళిత సేన నాయకులు యశ్వంత్ బన్సోడే,రజక సంఘం నాయకులు సుంకెట శ్రీనివాస్,తదితరులు మాట్లాడుతూ బహుజన నాయకుల జయంతులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించడం పై ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా బహుజన నాయకుల జయంతులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహిస్తు,వారి చరిత్రను పాఠ్యాంశంలో చేర్చి, సంత్ గాడ్గే బాబాకు భారతరత్న అవార్డు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పింగ్లే ప్రకాష్,వాడేకర్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



# నల్ల జెండాలతో భైంసాలో నిరసన ప్రదర్శన

**భైంసా,ఫిబ్రవరి 23,సూర్య మేజర్ న్యూస్**

రైతు గిట్టుబాటు ధర అడగడం నేరమా అని అఖిల భారత రైతు– కూలీ సంఘం (ఎ ఐ కె ఎం ఎస్)రాష్ట్ర ఉపాధ్యక్షుడు జె రాజు ప్రశ్నించారు.శుక్రవారం భైంసాలో అంబెద్కర్ విగ్రహం వద్ద సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్ కె ఎం)ఇచ్చిన "బ్లాక్ డే"లి పిలుపులో భాగంగా నల్ల జెండాలు పట్టుకుని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సంపదను, సహజ వనరులను,ఆస్తులను ఆదానీ,అంబానీ లకు దోచిపెడుతున్న బీజేపీ మోడీ ప్రభుత్వం,ఆరుకాలం రెక్కలను ముక్కలు చేసి కష్టపడి పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించలేరా అని ప్రశ్నించారు.జై జవాన్,జై కిసాన్ నినాదాలు ఉత్త ముచ్చటేనా అని ఎద్దేవా చేశారు.రైతే దేశానికి వెన్నెముక అంటూనే రైతు వెన్నులో తూటాలు దించిన మోడీ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పాలని అన్నారు.రైతులపై కాల్పులకు ఆదేశాలిచ్చిన హర్యానా ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేసి,సీఎం,హెూం మినిస్టర్ లపై హత్యానేరం కేసు నమోదు చేయాలని,విధుల్లో పాల్గొన్న పోలీసు అధికారులను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.25 ఏండ్ల యువ రైతు శుభకరన్ సింగ్ మృతికి కేంద్ర ప్రభుత్వ%ే% బాధ్యత వహించాలని,దేశ ప్రజలకు మోడీ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై చర్చించడానికి ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు నిర్వహించాలని అన్నారు.దేశంలో అన్నదాతలు అలమటిస్తుంటే మోడీ ప్రభుత్వంలో చలనం లేకపోవడం శోచనీయం అన్నారు.వెంటనే రైతు పండించిన పంటలకు మద్దతు ధర కల్పిస్తూ (ఎం ఎస్ పి) చట్టం చేయాలని, రైతు ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రైతు కుటుంబాలను ఆదుకోవాలని,కార్మిక కొత్త చట్టాలను ఉపసంహరణ చేసుకోవాలని డిమాండ్ చేశారు.లేకుంటే రైతు ఆగ్రహ జ్వాలలకు బీజేపీ ప్రభుత్వం పతనం కాక తప్పదని హెచ్చరించారు.ఈ బ్లాక్ డే కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు,కార్యదర్శులు సునారికరి రాజేష్,ఎం హరిత,ఎ ఐ ఎ డబ్ల్యు ఎస్ నాయకులు ముత్తన్న,నిమ్మ రాజన్న,ఎ ఐ కె ఎం ఎస్ నాయకులు ప్రసాద్,లక్మన్ పాల్గొన్నారు.

# మైనార్టీ గురుకుల ప్రిన్సిపాల్ సిబ్బంది నిర్లక్ష్యమే షేక్ అంజుమ్ 9వ తరగతి విద్యార్థిని మృతి

**- విద్యార్థిని మరణంకు కారకులైన గురుకుల ప్రిన్సిపాల్ ఏఎన్ఎం సిబ్బంది పై చర్యలు తీసుకోవాలి- జిల్లాలో ఉన్న ప్రతి వసతి గృహాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలి**

**- భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వినతి పత్రం**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 23 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కేజీబీవీ గురుకుల పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ ఏఎన్ఎం సిబ్బంది విద్యార్థుల ఆరోగ్యాల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు, దీనికి తోడు జిల్లా అధికారుల పర్యవేక్షణ పూర్తిగా లోపించింది, దానితో వసతి గృహాల్లో విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ ఏఎన్ఎం సిబ్బంది చేసేదే ఆటగా చెప్పిందే పాటగా కొనసాగుతుంది, గతంలో జిల్లా ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేనందున నలుగురు విద్యార్థులు మృతి చెందారు, దానితో అధికార యంత్రాంగము తుతూమంత్రంగా కొద్ది రోజులు పర్యవేక్షణ చేసి మళ్లీ యధాస్థితికి వచ్చారు, దానితో వసతి గృహాల్లో పనిచేస్తున్న వారిది ఇష్టారాజ్యం కావడం విద్యార్థులకు మెనూ ప్రకారంగా భోజనం పెట్టకపోవడం నాసిరకమైన మెనూ పాటించడంతో జిల్లాలో విద్యార్థులకు రక్తహీనత లోపించింది తద్వారా అనేక రోగాలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు, లోపించిన విద్యార్థులు జ్వరం బారిన పడి రక్త కణాలు పూర్తిగా పడిపోయి మరణిస్తున్నారు, దీనికి కారణం జిల్లాలో ఉన్న ఉన్నంత అధికారుల నిర్లక్ష్యమే జిల్లాలో ఏ ఒకనాడు కూడా వసతిగృహాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించిన దాఖలాలు లేవు ఏదైనా సంఘటన జరిగితే హడావుడి చేయడం జరుగుతుంది, డి ఎం హెచ్ ఓ ఇప్పటివరకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కేజీబీవీ గురుకులల్లో మెడికల్ క్యాంపులు పెట్టినటువంటి దాఖలాలు లేవు దానితో విద్యార్థుల రోగాలని గుర్తించలేక విద్యార్థులు మరణిస్తున్నారు కొన్ని గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఏదైనా వ్యాధి వస్తే అక్కడున్న సిబ్బందికి విద్యార్థులు చెప్తే ఆ విద్యార్థులని అక్కడున్న ఉపాధ్యాయులు బెదిరించి విద్యార్థులకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు, నాసిరకమైన భోజనం పెడుతున్నారని విద్యార్థులు అడిగితే మేము పెట్టిందే తినాలి విద్యార్థులను బెదిరిస్తున్నారు, కూడా ఈ విధంగానే జరిగితే నాసిరకమైన భోజనం పెట్టడం వల్ల నలుగురు విద్యార్థులు మృతి చెందారు, విద్యార్థులకు జ్వరాలు ఏదైనా వ్యాధులు వస్తే అక్కడున్న ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు ఫోను చేసి ఇంటికి పంపిస్తున్నారు, జ్వరం వస్తే పూర్తి బాధ్యత తీసుకొని ఎక్కడ కూడా ఉపాధ్యాయులు విద్యార్థులను ఆసుపత్రులకు తీసుకొని వెళ్లడం లేదు తల్లిదండ్రులకు తీరా సమయంలో చెప్పడంతో వాలు హడావిడిలో వెళ్లి ఇతర ప్రైవేట్ ఆస్పత్రిలో చూపించడం ద్వారా సమయానికి సరైన వైద్యం అందక విద్యార్థులు మృతి చెందుతున్నారు దానికి నిదర్శనమే నిన్న మైనార్టీ గురుకుల పాఠశాలలో షేక్ అంజుమ్ 9వ తరగతి విద్యార్థిని రక్తహీనత లోపించి రక్త కణాలు తగ్గి జ్వరంతో బాధపడి మృతి చెందింది దీనికి పూర్తి బాధ్యులు మైనార్టీ గురుకుల ప్రిన్సిపాల్ ఏఎన్ఎం సిబ్బంది కారణం ఎందుకనగా విద్యార్థినికి జ్వరం వచ్చే సమయంలో వారు తల్లిదండ్రులకు ఫోన్ చేసి మీ అమ్మాయిని ఇంటికి తీసుకెళ్లండి అనడంతో తల్లిదండ్రులు హుటాహుటిన వచ్చి ఆ విద్యార్థిని ఇంటికి తీసుకెళ్లి ఆస్పత్రికి తరలించడంతో అక్కడి డాక్టర్లు విద్యార్థినికి గత కొద్ది రోజుల నుంచి జ్వరం వస్తుంది రక్త కణాలు పడిపోయాయి అని చెప్పారు నిన్న విద్యార్థిని మృతి చెందింది దానికి కారణం మైనారిటీ గురుకుల ప్రిన్సిపల్ ఏఎన్ఎం సిబ్బంది వారిపై పూర్తి విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్ గారు వెంటనే తనిఖీలు చేయించి వారిపై చర్యలు తీసుకుంటానని అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కేజీబీవీ గురుకుల పాఠశాల ఉన్నంత అధికారులతో ప్రతి వారానికి వసతి గురువారని తనిఖీ చేసే విధంగా చర్యలు చేపడతామని అదేవిధంగా ప్రతి వసతి గృహంలో మెడికల్ క్యాంపులు నిర్వహించి రక్తహీనతతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు సరైన వైద్యం అందిస్తామని అన్నారు,ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు గెడం టీకనంద్, గొడిసెల కార్తీక్, పాల్గొన్నారు.

## మధుర జ్ఞాపకాలను మిగిల్చిన ఆల్ఫోర్స్ చమక్

### - 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక

**నిర్మల్ ఫిబ్రవరి 23, సూర్య మేజర్ న్యూస్**

పాఠశాల విద్య మధురానుభూతులను మిగులుస్తాయని మరియు చాలా కీలకంగా వ్యవహరిస్తున్నాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా? వి. నరేందర్ రెడ్డి స్థానిక అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ ప్రాంగణంలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు చదువుల తల్లి సరస్వతిమాత విగ్రహానికి పూలమాల వేసి జ్యోతిప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు నిర్దేశించినటువంటి మార్గదర్శకాలను చక్కగా పాటించాలని మరియు లక్ష్యాలు సాధించే విధంగా శ్రమించాలని వారు చెప్పారు. తరగతి గదుల్లో భోదించిన విషయాలు విద్యార్థుల జీవితాలపై చాలా ప్రభావం చూపుతుందని మరియు వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తాయని చెప్పారు. 10వతరగతిలో అత్యుత్తమ మార్కులను సాధించి విద్యార్థి జీవితంలో పొందేటువంటి మొట్టమొదటి పట్టాను చాలా ప్రశంసనీయంగా చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు నిర్దేశించినటువంటి ఆశయాలను సరియైన క్రమంలో పయనించి వాటిని సాధించే దిశగా ప్రయత్నం చేయాలని సూచించారు. ఎంతో మంది మహానుబావులు వారి ఉపాధ్యాయుల మార్గాలను పాటించి, అవలంబించిన విధానాలను చాలా బాగా అమలుపర్చి ఉత్తమంగా ఉండాలని చెప్పారు. విద్యార్థులకు పాఠశాలలో చదువుకున్న రోజులు చాలా మధుర జ్ఞాపకాలను మిగిలుస్తాయని వారు చెప్పారు. ప్రత్యేకంగా విద్యార్థులకు లక్ష్యాలను సాధించే విదానాలను సమగ్రంగా సముచితంగా తెలియపర్చాలని చెప్పారు. ఉపాధ్యాయ వృత్తి చాలా సవాళ్ళతో కూడుకున్నదని, అంతటి సవాళ్ళను సులభంగా ఎదురుకునేటట్టు సందేశాలను ఇస్తున్నామని ప్రత్యేకంగా విద్యార్థులకు వినోదాత్మక కార్యక్రమాలను నిర్వహిస్తూ వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తూ పారితోషికాలను అందజేస్తున్నామని వారు చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ఉత్తమంగా విద్యను అందించినందుకు మరియు ఎప్పటికప్పుడు మార్గదర్శకం చేసిన విద్యాసంస్థల అధినేత డా? వి. నరేందర్ రెడ్డిని మరియు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడంతో పాటు జ్ఞాపికలను ప్రధానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించినటువంటి రామ్మియరామ్, ఓమ్నారహ, కొమ్మా ఊయాల, స్నేహమేరా శాశ్వతం, చిన్ని చిన్ని ఆశ నృత్యాలు చాలా ఆకర్షనీయంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నిస్వార్థ సేవకులకు ఆకలి దప్పిక తీర్చిన లయన్స్ క్లబ్

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 23, సూర్య మేజర్ న్యూస్.**

విద్యార్థి దశ నుండి సమాజం పట్ల బాధ్యతతో గత మూడు రోజులుగా ఆర్కే 1 సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద నిస్వార్థంగా సమాజ సేవలో భాగస్వామ్యులైన జాతీయ సేవాపథకం వాలంటీర్స్ కు లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల గౌతమి ప్రెసిడెంట్ లయన్ భీమ మల్లేష్ ఆధ్వర్యంలో భక్తులకు సేవలందిస్తున్న 100 మంది విద్యార్థులకు, సిబ్బందికి పండ్లు, మంచినీటి బాటిళ్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎలా వేళల వారు నిర్వహించే సేవ కార్యక్రమాలు అభినందనీయమని భక్తులు వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ లయన్ చంద్రమోహన్ గౌడ్ ఉదారి, క్లబ్ సభ్యులు లయన్ అనిల్ రావు, మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గంగాపూర్‌లో ప్రారంభమైన బాలాజీ వెంకటేశ్వర స్వామి జాతర

### - భారీగా తరలి వస్తున్న భక్తులు - ఏర్పాట్లు పూర్తిచేసిన ఆలయ నిర్వాహకులు

**రెబ్బెన, ఫిబ్రవరి 23, సూర్య మేజర్ న్యూస్ :**

రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామశివారులోని గుట్టపై ప్రకృతి ఒడిలో వెలసిన బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తులకు కొంగుబంగారంగా మారింది. ప్రతి సంవత్సరం మాఘ శుద్ద పౌర్ణమి నాడు తిరుమల తిరుపతిలోని వెంకటేశ్వరస్వామి మూడు గడియల పాటు గంగాపూర్ ఆలయంలో కొలువుదీరి భక్తుల కోరికలు తీరుస్తాడని ప్రగాఢ విశ్వాసం. దీంతో మాఘశుద్ధ పౌర్ణమి నాడు భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చి స్వామి వారికి మొక్కులు సమర్పించుకుంటారు. ఇందుకోసం ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లను చేశారు. రెబ్బెన మండలంలోని గంగాపూర్ శ్రీ బాలాజీ వెంకటేశ్వరస్వామికి ఈ సంవత్సరం జాతర 23,24,25,తేదీల్లో నిర్వహించడానికి ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. శుక్ర వారం ఉదయం ఐదు గంటలకే స్వామి వారి దర్శనం ప్రారంభమవుతుంది. సాయంత్రం వరకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు తీర్చుకోవటంతో పాటు రథోత్సవంలో పాల్గొని భక్తిని చాటుకుంటారు. జాతర ప్రారంభాన్ని పురస్కరించుకొని స్వామి వారి కల్యాణాన్ని భక్తజన సందోహం మధ్య వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. శని వారం స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకోనున్నారు. అదివారంతో జాతర ముగియనుంది. ఈ జాతరకు చుట్టు పక్కల జిల్లాలతో పాటు మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు వస్తారు. భక్తుల సౌకర్యార్థం విద్యుద్ దీపాలు, మూత్రశాలల ఏర్పాట్లు చేశారు. అలాగే మండల కేంద్రం నుంచి ఆలయం వరకు రోడ్డుకు ఇరువైపులా శుభ్రం చేయించి రాకపోకలకు సులువుగా సాగేలా చర్యలు తీసుకున్నారు. భక్తులకు రాకపోకలకు సులువుగా ఉండేందుకు మండల కేంద్రం నుంచి ఆలయం వరకు రోడ్డుకిరువైపులా పెరిగిన ముళ్లకంచెలు, చెట్లను తొలగించి వెడల్పు చేశారు. జాతర ఏర్పాట్లను కలెక్టర్ భోర్కుడే హేమంత్ ఐఏఎస్,జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ ఐపిఎస్ పలువురి అధికారులు, నాయకులు దగ్గరుండి పరిశీలించారు.




## దేశంలోని పేద ప్రజలకు న్యాయం జరగాలంటే మోడీ తోనే సాధ్యం

### - ఉత్సాహంగా సాగుతున్న బిజెపి విజయ సంకల్ప యాత్ర

### - కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 23, సూర్య మేజర్ న్యూస్.**

మీ పిల్లల భవిష్యత్తుకు, దేశంలో పేద ప్రజలకు న్యాయం జరగాలంటే నరేంద్ర మోడీ ని మరొకసారి ప్రధాన మంత్రిని చేయాలని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి కోరారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భాజపా గెలుపే లక్ష్యంగా పదేళ్లలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మోడీ సుపరిపాలనను ప్రజలకు వివరించేందుకు కిషన్ రెడ్డి విజయ సంకల్ప యాత్ర చేపట్టారు. అందులో భాగంగా విజయ సంకల్ప యాత్ర శుక్రవారం మందమర్రికి చేరింది. ఈ సందర్భంగా కార్యకర్తలు పాత బస్టాండ్ నుండి భారీ బైక్ ర్యాలీ నిర్వహించి మందమర్రి మార్కెట్ ప్రధాన కూడలిలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యమైన రామ మందిర నిర్మాణాన్ని పూర్తిచేసిన మోడీకే ప్రజలు మద్దతునిస్తున్నారని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిందని, కేసీఆర్ పాలన మీద కోపంతో కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపించారు తప్ప కాంగ్రెస్ మీద ప్రేమతో కాదని అన్నారు. ఏరు దాటే దాకా ఓడ మల్లన్న ఏరు దాటాక



బోడి మల్లన్న అన్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహారం ఉందని ఎద్దేవా చేశారు. మహిళల గౌరవాన్ని కాపాడేందుకు 20 కోట్ల మరుగుదొడ్లు నిర్మించారని, ఆరోగ్య రీత్యా ఎటువంటి అపద వచ్చిన ఆపరేషన్స్ కొరకు కార్పొరేట్ ఆసుపత్రిలో 5 లక్షలు కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుందనీ, పొదుపు సంఘాలకు 20 లక్షల వరకు రుణం పొందే అవకాశం కల్పించారని, తెలంగాణ రాష్ట్రంలో రహదారులు అత్యున్నత స్థాయిలో నిర్మాణం చేపట్టారని, దేశం ఇంకా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భాజపా గెలిపించి మోదీని మరొక సారి ప్రధానమంత్రిని చేయాలని ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు వెర్రబెల్లి రఘునాథ్, బిజెపి చెన్నూర్ నియోజకవర్గ నాయకులు దుర్గం అశోక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆరుముల్ల పోషం, పట్టణ అధ్యక్షులు మార్త కుమారస్వామి, సీనియర్ నాయకులు డివి దీక్షితులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం పై జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**నిర్మల్ ఫిబ్రవరి 23, సూర్య మేజర్ న్యూస్**

పధాన మంత్రి విశ్వకర్మ పథకంలో అర్హులైన కులవృత్తుల వారందరు దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక బాలాజీ ఇన్ హోల్ లో ప్రదాన మంత్రి విశ్వకర్మ పథకం పై జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం కులవృత్తులు చేసుకునే వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పథకం కింద 5 శాతం వడ్డీకి రుణం పొందవచ్చని, సబ్సిడీ సైతం ఉంటుందని తెలిపారు. వివిధ కుల వృత్తులు చేసుకునే వారికి శిక్షణ, మార్కెటింగ్ తో పాటు, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఇదివరకే కులవృత్తి చేసుకునేవారు వారి వృత్తిలో నిరంతరం కొనసాగడమే కాకుండా వారి నైపుణ్యాలను ఇంకా పెంపొందించుకోవచ్చని అన్నారు. ఈ పథకంలో 18 రకాల చేతివృత్తుల వారు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని, కుటుంబంలో ఒకరు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. లబ్ధిదారులు మీసేవ కేంద్రాలు, గ్రామ, వార్డు పంచాయతీల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తుకు ఎటువంటి రుసుము ఉండదని, పథకంలో మొదటి విడతగా లక్ష రూపాయల రుణం మంజూరు చేయబడుతుందని వివరించారు. ఋణ మొత్తాన్ని 18 నెలల్లోగా చెల్లించాలని రెండో విడతలో 2 లక్షల వరకు రుణం మంజూరు చేయబడుతుందని, ఈ మొత్తాన్ని 30 నెలల్లో చెల్లించాలని తెలిపారు. ఆసక్తి ఉన్న లబ్ధిదారులకు ప్రాథమిక శిక్షణలో భాగంగా గుర్తించబడిన నైపుణ్య కేంద్రాలలో వారం రోజులు శిక్షణ ఇవ్వబడుతుంది. ఈ శిక్షణలో లబ్ధిదారులకు రోజుకు 500 చొప్పున వేతనం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎం ఈ డి ఎఫ్ ఓ నవీన్ కుమార్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ నర్సింహా రెడ్డి, ఎల్ డి ఎం చంద్రశేఖర్, పి డి మెప్మ సుభాష్, అధికారులు, వివిధ రకాల చేతివృత్తుల వారు పాల్గొన్నారు.



# బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థిని ఆత్మహత్య

## - ఈ విద్యా సంవత్సరంలో ఇది ఐదో ఘటన

**ముథోల్,ఫిబ్రవరి23,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా బాసర ఆర్జీయూకేటీ ట్రిపుల్ ఐటీలో గురువారం రాత్రి శిరీష (17) అనే విద్యార్థిని హాస్టల్ గదిలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.సంగారెడ్డి జిల్లా మానూరు మండలం దావూరు గ్రామానికి చెందిన శిరీష ఈ విద్యా సంవత్సరమే ట్రిపుల్ ఐటీలో ప్రవేశం పొంది పీయూసీ (ప్రీ యూనివర్సిటీ కోర్సు) మొదటి సంవత్సరం చదువుతోంది.గురువారం రాత్రి భోజనానికి వెళ్లి వచ్చిన విద్యార్థులు హాస్టల్ గదిలో ఆమె ఆత్మహత్య చేసుకుని ఉండడం గమనించి షాక్కు గురయ్యారు. శిరీష వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్యకు పాల్పడిందా? లేక ఒత్తిడితోనా? లేని పక్షంలో మరే ఇతర కారణాలు ఉన్నాయా?అన్న విషయం తెలియాల్సి ఉంది.పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని విచారణ జరుపుతున్నారు.కాగా తన బావ ఇటీవల ఆత్మహత్య చేసుకోవడంతో ఆ విషాదాన్ని తట్టుకోలేక తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు శిరీష ఘటనాస్థలంలో ఉంచిన సూసైడ్ నోట్లో పేర్కొంది. ఈ విద్యా సంవత్సరం ప్రారంభమైన నాటి నుంచి ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో ఇది ఐదో ఆత్మహత్య ఘటన.

# వరల్డ్ మొబైల్ కాంగ్రెస్‌కి ఆర్మూర్ సంతోష్ రెడ్డి

**ముథోల్, ఫిబ్రవరి 23,సూర్య, మేజర్ న్యూస్**



ముథోల్ మండలంలోని అష్ట గ్రామానికి చెందిన ఆర్మూర్ సంతోష్ రెడ్డి 26 నుండి 29 వరకు స్పెయిన్ లోని బార్సిలోనాలో జరిగే వరల్డ్ మొబైల్ కాంగ్రెస్ 2024 కి హాజరవుతున్నారు. ఇండస్ట్రియల్ క్రెడిట్ అండ్ ఇన్వెస్ట్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తరపున వెళ్తున్నారు. సాంకేతిక రంగంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు, యువతకు మార్గదర్శనం చేస్తూ తనదైన శైలిలో సంతోష్ రెడ్డి ముందుకు వెళు న్నారు. పర్యావరణ హితం కోసం మొక్కలు నాటే కార్యక్రమాన్ని యజ్ఞంల నిర్వహించారు. వరల్డ్ మొబైల్ కాంగ్రెస్ 2024 కి హాజరు కావడం పట్ల అభిమానులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# భక్తులతో కిటకిట సమ్మక్క సారలమ్మ జాతర

**ముథోల్,23ఫిబ్రవరి,సూర్య మేజర్ న్యూస్**

ముథోల్ మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో గత మూడు రోజులుగా కొన సాగుతున్న సమ్మక్క సారలమ్మల జా తర ఎంతో వైభవంగా జరుగుతుంది. శుక్రవారం మండల కేంద్రమైన ముథోల్ తోపాటు మండలంలోని ఆయా గ్రామా ల నుండి పక్క మండలాలైన లోకేశ్వ రం, బైంసా, బాసర, కుబీర్, కుంటాల మండలాల నుండి పక్క రాష్ట్రమైన మహారాష్ట్ర లోని ధర్మాబాద్ , నాందేడ్ తదితర ప్రాంతాల నుండి భక్తులు అధి క సంఖ్యలో అమ్మవార్లను దర్శించు కున్నారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవార్లకు బంగారం (బెల్లం) ఒడి బియ్యం,మేకలు కోళ్లతో మొక్కలను చెల్లించుకున్నారు. సమ్మక్క- సారల మ్మలను దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని భక్తులు వ్యక్తం చేశారు. దీంతో దేవాదాయ స్థా పకులు రేణుకమ్మ, దేవాలయ ధర్మకర్త జాదవ్ సతీష్ కుమార్ అమ్మవార్లకు పూజలు చేసి అనంతరం మాట్లాడుతూ సమ్మ క్క సారలమ్మ జాతర మొక్కలను తీ ర్చుకోవడానికి భక్తులు ఆయా ప్రాం తాల నుండి వస్తున్నారన్నారు. గత మూడు రోజుల నుండి భక్తులు అమ్మ వార్లకు కానుకలను ఓడి బియ్యం సమర్పించి నిలువెత్తు బంగారాన్ని (బెల్లం) పంచిపెట్టారు. ఆలయ ప్రాంగ ణంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు వారు పేర్కొన్నారు.



# మొక్కులు చెల్లించిన న్యాయమూర్తి .సీనియర్ సివిల్ జడ్జి అర్పిత

**లక్షెటిపేట,సూర్య మేజర్ న్యూస్**

ప్రజలంతా సుభిక్షింగా ఉండాలని సమ్మక్క-సారక్క వానదేవతలకు మొక్కుకున్నారు.మున్సిపాలిటీలోని ఇటిక్యాలలోని సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇటిక్యాలలో సమ్మక్క సారక్క జాతర ఏర్పాట్లు చాలా బాగున్నాయన్నారు. వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కాకుండా ఇక్కడి కమిటీ వారు ఏర్పాట్లు చేయడం గొప్ప విషయమన్నారు. గోదావరి నది తీరాన మంచి వాతావరణం లో ఈ గద్దెలు ఉన్నాయన్నారు. ప్రజలందరికి సమ్మక్క సారక్క జాతర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అద్యక్షులు నిమ్మ రత్నాకర్, సీనియర్ న్యాయవాది గడికొప్పుల కిరణ్, న్యాయవాది చోరగుడి సుమన్, చక్రవర్తి, మున్సిపల్ కౌన్సిలర్ గడికొప్పుల ఉమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.



# తీస్రి బార్ మోడీ సర్కార్ మోడీ సర్కార్

## - బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి

**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 23, సూర్య మేజర్ న్యూస్:**





బిజెపి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విజయ సంకల్ప యాత్ర ఆసిఫాబాద్ నుండి ప్రారంభమై తాండూర్, బెల్లంపల్లి, మందమరి మీదుగా సాగుతూ శు క్రవారం మంచిర్యాల్ చేరుకుంది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సాగుతున్న ఈ యాత్ర మంచిర్యాల పట్టణంలో బెల్లంపల్లి చౌరస్తా, ఐబి, ఓవర్ బ్రిడ్జ్, ముక్రం చౌరస్తా మీదుగా సాగి ముక్రాం చౌరస్తాలో బహిరంగ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశం అంతా తీస్రి బార్ మోడీ సర్కార్ అని నినాదిస్తుంది అన్నారు. భారతదేశం మోడీ నాయకత్వంలో ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. మోడీ నాయకత్వంలో భారతదేశం సురక్షితంగా ఉందని అన్నారు. గత పాలకులు భారతదేశాన్ని పరాయి దేశాల ముందు తలవంచుకునేలా చేశారని, కుంభకోణాలతో, బాంబుల మోతలతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ తమ జీవనం సాగించేవారని మోడీ సర్కార్ వచ్చాకే భారతదేశానికి నిజమైన స్వేచ్ఛ వచ్చిందని అన్నారు.ఒకప్పుడు భారతదేశంలో కేవలం రెండే సెల్ ఫోన్ల తయారు చేసే కంపెనీలు ఉండేవని,నేడు చైనా దేశం తర్వాత అతిపెద్ద మొబైల్ ఫోన్లో తయారీ దేశంగా భారతదేశాన్ని నిలిపిన ఘనత మోడీకే చెందుతూనే అని అన్నారు.ప్రపంచం మొత్తం కరోనా చేతుల్లో చిక్కుకున్నప్పుడు మోదీ నాయకత్వంలో ఉన్న భారతదేశం మాత్రమే కరోనా మహమ్మారిని దీటుగా ఎదుర్కొంది అని అన్నారు. కరోనా మహమ్మారికి వ్యాక్సిన్ కనుక్కొని భారతదేశం ప్రపంచానికే పెద్దదిక్కుగా నిలిచిన విషయం దేశ ప్రజలు గ్రహించాలని అన్నారు.మోడీ నాయకత్వంలో మన దాయాది దేశమైన పాకిస్తాన్ ను ఆర్థికం,వాణిజ్యపరంగా ఏకాకిని చేయడంలో మోడీ సఫలీకృతమైన విషయం ప్రజలు గ్రహిస్తూనే ఉన్నారని అన్నారు.మంచిర్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ మాట్లాడుతూ భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఎఫ్ సి ఐ పునర్ ప్రారంభించి స్థానికంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు.మంచిర్యాల పట్టణం చుట్టూ విశాలమైన రోడ్లు,పట్టణంలోని అండర్ బ్రిడ్జ్, పేద ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం కేవలం బిజెపికే సాధ్యమని అన్నారు.ఏప్రిల్ మొదటి వారంలో జరిగే పార్లమెంట్ ఎన్నికల లో ప్రజలు ఆలోచించి, దేశ భవిష్యత్తు, తమ భవిష్యత్తు, తమ పిల్లల భవిష్యత్తు, దేశంలో ఎవరు అధికారంలో ఉంటే బాగుంటుందో ఆలోచించి తమ ఓటు హక్కు వినియోగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పల్లె గంగా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ, సోగల కుమార్, రజనీష్ జైన్,ముల్కల్ల మల్ల రెడ్డి, మున్న రాజ సిసోడియా,నగునూరి వెంకటేశ్వర్ గౌడ్,తుల ఆంజనేయులు,దుర్గం అశోక్, ఆకుల అశోక్ వర్ధన్,వంగపల్లి వెంకటేశ్వర రావు,బీజేపీ జిల్లా నాయకులు,మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్థికంగా వెనుకబడిన కుల వృత్తుల వారిని ఆదుకోవడమే విశ్వకర్మ లక్ష్యం

## - విశ్వకర్మ యోజన జిల్లా కోఆర్డినేటర్ గొర్ల రాజు యాదవ్

**బోథ్ టౌన్,ఫిబ్రవరి 23,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పీఎం విశ్వకర్మ యోజన పథకం గురించి పంచాయతీ కార్యదర్శులకు ఎంపీవోలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పీఎం విశ్వకర్మ యోజన జిల్లా కోఆర్డినేటర్ గొర్ల రాజు యాదవ్ మాట్లాడుతూ ప్రధాని 70 సంవత్సరాల స్వతంత్ర భారత అవనిలో చేతి వృత్తులు చేసే కుల వృత్తుల వారిని ఆదరించకపోవడం వలన విశ్వకర్మలు ఎంతో దుర్భరమైన జీవితం గడిపారని, ఇప్పటి వరకు వారు ఎంతో నష్టానికి గురయ్యారని, ఈ విషయం గమనించిన ప్రధాని చేతివృత్తుల వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆశయంతో పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రారంభించినందుకు మన చేతివృత్తుల వారు భారత ప్రధానికి బాసటగా నిలవాలని ఈ సందర్భంగా అవగాహన సదస్సులో పంచాయతీ గ్రామ కార్యదర్శులు ఈ పథకం ద్వారా చేతి వృత్తి చేసి బ్రతికే వారు లబ్ధి పొందే విధంగా చూడాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి నోడల్ అధికారి రాజేష్,పరిశ్రమల జయం లీడ్ బ్యాంకు మేనేజర్ బీసీ కార్పొరేషన్ ఈడీ, డిపిఓ డిఎల్పిఓ మెస్మా ఆఫీసర్,సిఎస్సి సెంటర్ అధికారి తదితరులు పాల్గొన్నారు.